ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ: 24.06.2024 సమయం 12.30 గంటలు

ముఖ్యాంశాలు

1. ఈరోజు 18వ లోక్ సభ సమావేశాలు ప్రారంభం అయ్యాయి. 18వ లోక్‌సభ ప్రొటెం స్పీకర్‌గా భర్తృహరి మహతాబ్‌తో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రమాణ స్వీకారం చేయించారు.
2. 18వ లోక్ సభ సమావేశాలు ప్రారంభం సందర్భంగా ప్రతిపక్షాలు బాధ్యతగా వ్యవహరించాలని ప్రధానమంత్రి నరేంద్రమోదీ వ్యాఖ్యానించారు.
3. కేంద్ర బొగ్గుగనుల శాఖ మంత్రి G. కిషన్ రెడ్డి క్రిటికల్, స్ట్రాటజిక్ ఖనిజాల బ్లాకుల నాల్గవ విడత వేలాన్ని ఈరోజు న్యూఢిల్లీలో ప్రారంభించనున్నారు.
4. **తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం** ప్రభుత్వ పాఠశాలలు, రెసిడెన్షియల్ పాఠశాలలను ఆధునీకరించాలని యోచిస్తోంది.

---------

## PREZ-LOK SABHA SPEAKER

18వ లోక్ సభ సమావేశాలు ఈరోజు ప్రారంభమయ్యాయి. ఈరోజు రాష్ట్రపతి భవన్‌లో జరిగిన కార్యక్రమంలో 18వ లోక్‌సభ ప్రొటెం స్పీకర్‌గా భర్తృహరి మహతాబ్‌తో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ కార్యక్రమంలో ఉపరాష్ట్రపతి జగ్‌దీప్ ధన్‌కర్, ప్రధానమంత్రి నరేంద్రమోదీ కూడా పాల్గొన్నారు. మొదటి రోజు ప్రొటెం స్పీకర్ 280 మంది సభ్యులతో ప్రమాణస్వీకారం చేయిస్తారు.

- ఎస్ ఎస్ డి

PM TAKES OATH AS MP

18వ లోక్ సభ సమావేశాల్లో ప్రధానమంత్రి నరేంద్రమోదీ లోక్ సభ సభ్యునిగా ప్రమాణ స్వీకారం చేశారు. ప్రొటెం స్పీకర్ భర్తృహరి మహతాబ్ అధ్యర్యంలో ఆయన ఎంపీగా బాధ్యతలు స్వీకరించారు. ప్రధాన ప్రమాణ M స్వీకారం సమయంలో పలువురు సభ్యులు మోదీ మోదీ అని నినాదాలు చేస్తూ సభను హోరెత్తించారు. ప్రధాని తర్వాత పలువురు సీనియర్ మంత్రులు వరుస క్రమంలో పార్లమెంటు సభ్యులుగా ప్రమాణ స్వీకారం చేశారు.

**ANI)**

## PM-PARL SESSION

పార్లమెంట్ వెలుపల సమావేశానికి ముందు మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ... ప్రభుత్వాన్ని నడపడానికి మెజారిటీ అవసరమని, దానికన్నా దేశాన్ని ఏకాభిప్రాయంతో నడపటం చాలా ముఖ్యమని అన్నారు. రాజ్యాంగ పవిత్రతని కాపాడుతూ, అందర్నీ ఏకతాటిపై తీసుకువెళ్ళి త్వరితగతిన నిర్ణయాలు తీసుకోవాలని తమ ప్రభుత్వం కోరుకుంటుందని ఆయన అన్నారు.

- **NSD**

**PM**

**ప్రతితిపక్షాలు బాధ్యతగా వ్యవహరించాలని ప్రధానమంత్రి నరేంద్రమోదీ వ్యాఖ్యానించారు. 18వ లోక్ సభ తొలి రోజు సమావేశాల సందర్భంగా ప్రధానమంత్రి మీడియాతో మాట్లాడారు. సభ్యులందరినీ కలుపుకొని 2047 వికసిత్ భారత్ లక్ష్యం దిశగా సాగుతామని అన్నారు. ప్రజల ఆకాంక్షలు నెరవేర్చేందుకు విపక్షాలు సహకరించాలని కోరారు. దేశ చరిత్రలో ఎమర్జెన్సీ ఒక మచ్చ అని ప్రధానమంత్రి అన్నారు. అటువంటి పొరపాటు పునరావృత్తం కాకూడదని ఆయన అన్నారు. రాజ్యాంగానికి గౌరవం ఇచ్చి నిర్ణయాలు తీసుకుంటామని తెలిపారు.**

**ఎఎస్ఐ**

**RIJIJU-PARLIEMENT**

అంతకుముందు పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరెన్ రిజిజు ఈరోజు ప్రారంభం కానున్న 18వ లోక్‌సభకు కొత్తగా ఎన్నికైన పార్లమెంటు సభ్యులందరినీ స్వాగతించారు. సభ్యులకు సహాయం చేయడానికి తాను అందుబాటులో ఉంటానని రిజిజు సామాజిక మాధ్యమ పోస్ట్‌లో హామీ ఇచ్చారు. సభను మంచి సమన్వయంతో నిర్వహించడానికి తాను ఎదురుచూస్తున్నానని ఆ పోస్టులో పేర్కొన్నారు.

**NSD**

## MINES AUCTION

కేంద్ర బొగ్గుగనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి, బొగ్గు గనుల శాఖ సహాయ మంత్రి సతీష్ చంద్ర దూబే క్రిటికల్, స్ట్రాటజిక్ ఖనిజాల బ్లాకుల నాలుగవ విడత వేలాన్ని ఈరోజు న్యూఢిల్లీలో ప్రారంభించనున్నారు. ఈ సందర్భంగా గుర్తింపు పొందిన రెండు ప్రైవేటు అన్వేషణ సంస్థలకు ధృవపత్రాలను ప్రధానం చేస్తామని కూడా మంత్రిత్వ శాఖ తెలిపింది. ఖనిజ వనరుల వెలికితీత సామర్థ్యం పెంచేందుకు, ఖనిజాలను అనుకూలమైన మిశ్రమాలు, లోహాలుగా మలచేందుకు, అంకుర సంస్థలకు, పరిశోధన అభివృద్ధి సంస్థలకు అనుమతి లేఖలు అందజేస్తామని ఆ శాఖ తెలియజేసింది. లైసెన్స్ హక్కుదారులు చేసిన అన్వేషణ ఖర్చులను పాక్షికంగా సర్దుబాటు చేసే పథకాన్ని ప్రకటిస్తామని తెలియచేస్తూ, దేశ ఆర్థికాభివృద్ధి, ఖనిజ భద్రతలో క్రిటికల్, స్ట్రాటజిక్ ఖనిజాలు ముఖ్య పాత్ర పోషిస్తాయని కూడా మంత్రిత్వశాఖ ఈ సందర్భంగా తెలియజేసింది.

- ఎన్ ఎస్ డి

## JAISHANKAR-PASSPORT

12వ పాస్ పోర్ట్ సేవా దినోత్సవం సందర్భంగా విదేశాంగశాఖ మంత్రి డాక్టర్ ఎస్. జైశంకర్ మన దేశంలో , విదేశాలలో ఉన్న అన్ని పాస్ పోర్టు ప్రాధికార సంస్థలకు శుభాకాంక్షలు తెలియచేశారు. పౌరులను దృష్టిలో ఉంచుకుని పని చేసే దేశ విదేశాంగ విధానాన్ని మరింత

ముందుకు తీసుకువెళ్ళే క్రమంలో వారి సేవలు అభినందనీయమని ఒక సామాజిక మాధ్యమ పోస్టులో జైశంకర్ పేర్కొన్నారు. పాస్ పోర్ట్ లను త్వరితగతిన పంపిణీ చేసే పనిలో భాగంగా ఈ మధ్యకాలంలో వచ్చిన మార్పులు గుర్తింపు తెచ్చుకోవటాన్ని ఆయన అభినందించారు. పాస్ పోర్ట్ సేవలను సరైన సమయంలో నమ్మకంగా, పారదర్శకంగా పౌరులకు అందుబాటులో ఉంచేందుకు విదేశాంగశాఖ కట్టుబడి ఉందని ఆయన అన్నారు.

**NSD**

**NEET- ARREST- MAHARASTR**

నీట్ పేపర్ లీక్ కేసులో నాందేడ్ యాంటీ టెర్రరిస్ట్ స్క్వాడ్ (ATS) సంజయ్ తుకారాం జాదవ్, జలీల్ ఉమర్ ఖాన్ పఠాన్ అనే ఇద్దరు వ్యక్తుల ప్రమేయం ఉందనే అనుమానంతో వారిని అదుపులోకి తీసుకుంది. వారిద్దరూ జిల్లా పరిషత్ పాఠశాలల్లో ఉపాధ్యాయులుగా పని చేస్తూ లాతూర్‌లో ప్రైవేట్ శిక్షణ సంస్థలను నడుపుతున్నారు. వీరితోపాటు ఈరన్న మష్నాజీ కొంగళ్వార్, గంగాధర్ (ఢిల్లీ) అనే ఇద్దరి వ్యక్తులతో కలిపి మొత్తం నలుగురిపై లాతూర్‌లోని శివాజీనగర్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైంది. ఈ మొత్తం కేసును దర్యాప్తు చేసేందుకు లాతూర్ సిటీ సబ్ డివిజనల్ పోలీస్ ఆఫీసర్ భగవత్ ఫండే నేతృత్వంలో ఒక ప్రత్యేక దర్యాప్తు బృందం ఏర్పాటు చేయగా, తదుపరి దర్యాప్తు కొనసాగుతోంది.

**NSD**

**NDMA- PAHALGAM**

కేంద్ర పాలిత ప్రాంతం జమ్మూ కాశ్మీర్‌లో, రాబోయే శ్రీ అమర్‌నాథ్ యాత్ర 2024కి సన్నాహకంగా జాతీయ విపత్తు నిర్వహణ అథారిటీ (NDMA) దక్షిణ కాశ్మీర్‌లోని అనంత్‌నాగ్ జిల్లాలోని పహల్గామ్‌లో టేబుల్-టాప్ డ్రిల్ నిర్వహించింది. ఈ సమావేశానికి మేజర్ జనరల్ సుధీర్ బహ్లా (రిటైర్డ్) అధ్యక్షత వహించారు. వీరు అమర్‌నాథ్ యాత్ర సందర్భంలో విపత్తు నిర్వహణలో పాల్గొన్న వివిధ ఏజెన్సీలు విభాగాలపై సమీక్ష నిర్వహించారు. మేఘాల విస్ఫోటనం, వరదలు, అగ్నిప్రమాదాలు, కొండచరియలు విరిగిపడటం, రాళ్లపాతాలు మొదలైన

వాటితో సహా ఏదైనా విపత్తు ప్రమాదాలకు వేగంగా ప్రతిస్పందించి ఉపశమన చర్యలు చేపట్టాల్సిన ప్రాముఖ్యతను నొక్కి చెప్పారు.

కాగా జమ్మూ కాశ్మీర్‌లో, ఈ నెల 29న ప్రారంభమయ్యే శ్రీ అమర్‌నాథ్‌జీ యాత్రకు సంబంధించి, డైరెక్టర్ హెల్త్ సర్వీసెస్ కాశ్మీర్ (DHSK), డాక్టర్ ముస్తాక్ అహ్మద్ రాథర్ చందన్‌వారి బేస్ క్యాంప్ హాస్పిటల్ నుండి శేషనాగ్ బేస్ క్యాంప్ హాస్పిటల్ వరకు విస్తృత పర్యటన నిర్వహించారు. పర్యటన సందర్భంగా, ఆరోగ్య సంరక్షణ సేవల సజావుగా పని చేయడానికి అవసరమైన సిబ్బంది, మౌలిక సదుపాయాలు, మందులు, పరికరాలు ఇతర రవాణా సదుపాయాల లభ్యత పరంగా ఆరోగ్య సౌకర్యాలపై డైరెక్టర్ వివరణాత్మక సమీక్ష నిర్వహించారు.

**NSD**

## HEALTH MINISTRY-FAKE NEWS

సీనియర్ సిటిజన్లకు తమ మంత్రిత్వశాఖ ఉచిత ఆరోగ్యభీమా కల్పించనున్నట్లు సామాజిక మాధ్యమాల్లో ప్రచారమవుతున్న సమాచారం నకిలీదని కేంద్ర ఆరోగ్య కుటుంబసంక్షేమ మంత్రిత్వశాఖ తెలియచేసింది. అలాంటి సమాచారం ఏమీ తమ మంత్రిత్వశాఖ అందజేయలేదని తెలిపింది.

**NSD**

### TELANGANA-SCHOOLS

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలు, రెసిడెన్షియల్ పాఠశాలలను ఆధునీకరించాలని యోచిస్తోంది. సమీకృత గురుకుల పాఠశాలల ప్రాంగణంలో ఒకే కప్పు కింద ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ గురుకుల పాఠశాలల ఏర్పాటుకు ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. రాష్ట్రంలోని అన్ని అసెంబ్లీ నియోజకవర్గాల్లో సమీకృత గురుకుల పాఠశాల ప్రాంగణాలను నిర్మించనున్నారు. తొలుత కొడంగల్, మధిర అసెంబ్లీ నియోజకవర్గాల్లో ప్రయోగాత్మకంగా సమీకృత గురుకుల పాఠశాల ప్రాంగణాల నిర్మాణం చేపట్టనున్నారు. తర్వాత దశలవారీగా అన్ని నియోజకవర్గాల్లో ఈ ప్రాంగణాలు ఏర్పాటు చేయనున్నారు. సమీకృత గురుకుల

పాఠశాలల ఏర్పాటుపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి నిన్న హైదరాబాద్‌లో సంబంధిత అధికారులతో సమీక్షించారు. ఆర్కిటెక్ట్‌లు సమర్పించిన ఈ సమీకృత పాఠశాలల ఆకృతులను వారు పరిశీలించారు. తరగతి గదులతో పాటు పాఠశాల క్యాంపస్‌లను అంతర్జాతీయ పాఠశాలలతో సమానంగా అధునాతన విద్యా సంస్థలుగా నిర్మిస్తారు.

**NSD**

**EAM-UAE**

విదేశాంగ మంత్రి డాక్టర్ ఎస్. జైశంకర్ యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ విదేశాంగ మంత్రి షేక్ అబ్దుల్లా బిన్ జాయెద్ బిన్ సుల్తాన్ అల్ నహ్యాన్ తో నిన్న అబుదాబిలో సమావేశమయ్యారు. రెండు దేశాల మధ్య నానాటికీ పెరుగుతున్న సమగ్ర వ్యూహాత్మక భాగస్వామ్యంపై ఫలవంతమైన, లోతైన చర్చలు జరిగాయని సామాజిక మాధ్యమ పోస్టులో డాక్టర్ జయశంకర్ తెలిపారు. ప్రాంతీయ అంతర్జాతీయ సమస్యలపై UAE విదేశాంగ మంత్రి జరిపిన చర్చలను, దృష్టి కోణాన్ని కూడా డాక్టర్ జయశంకర్ ఈ సందర్భంగా ప్రశంసించారు.

**NSD**

REV. IMD WEATHER

రాబోయే ఐదు రోజుల పాటు కొన్ని ప్రాంతాల్లో భారీ నుండి అతి భారీ వర్షాలు కురుస్తాయని భారత వాతావరణ శాఖ (IMD) అంచనా వేసింది. నైరుతి రుతుపవనాలు అరేబియా సముద్రం, గుజరాత్, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్, ఒడిశా జార్ఖండ్‌లోని మరికొన్ని ప్రాంతాలలోకి ప్రవేశించాయి. మరికొద్ది రోజుల్లో ఇవి మరింత ముందుకు వ్యాపించే అవకాశం ఉంది. పశ్చిమ మధ్యప్రదేశ్, గుజరాత్ I అండమాన్, నికోబార్ దీవులలో ఈరోజు ఉరుములు, మెరుపులు, ఈదురు గాలులతో పాటు పలు చోట్ల తేలికపాటి వర్షాలు కురిసే అవకాశం ఉంది. ఉత్తరప్రదేశ్, బీహార్, జార్ఖండ్ ఒడిశాలో వచ్చే 5 రోజులలో ఉరుములు, మెరుపులు, ఈదురు గాలులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉంది. ఈశాన్య భారత్ పశ్చిమ బెంగాల్‌లో, రాబోయే ఐదు

రోజుల పాటు భారీ నుండి అతి భారీ వర్షాలు కురుస్తాయని తెలిపింది. ఇదిలా ఉండగా, పశ్చిమ ఉత్తరప్రదేశ్, పంజాబ్, హర్యానా, చండీగఢ్  ఢిల్లీలోని కొన్ని ప్రదేశాలలో వేడి గాలులు వీచే పరిస్థితులు ఈరోజు  రేపు ఉండి, ఆ తర్వాత తగ్గుతాయని తెలిపింది.

**NSD**

**FUR  REV T20 WORLD CUP**

ఐసీసీ ప్రపంచ కప్  టీ 20 క్రికెట్ పోటీలో ఈరోజు జరిగే సూపర్ ఎయిట్ మ్యాచ్ లో భారత్ జట్టు ఆస్ట్రేలియా జట్టుతో తలపడుతుంది. ఈ మ్యాచ్ ఈ రాత్రి 8 గంటలకు సెయింట్ లూసియా లోని గ్రాస్ ఐస్లెట్ దారెన్ సామీ నేషనల్ క్రికెట్ స్టేడియంలో జరుగుతుంది.  T20 మ్యాచ్ లలో గతంలో భారత ఆస్ట్రేలియా జట్లు 31 సార్లు తలపడగా భారత్ జట్టు 19, ఆస్ట్రేలియా జట్టు 11 మ్యాచుల్లో విజయం సాధించాయి. భారత జట్టు ఇప్పటికే సూపర్ 8 గ్రూప్ లో ఆఫ్ఘనిస్తాన్ బంగ్లాదేశ్ జట్లను ఓడించింది.

**NSD**

**NDMA- PAHALGAM**

In the Union Territory of Jammu and Kashmir, the National Disaster Management Authority (NDMA) conducted a table-top exercise at Pahalgam in south Kashmir's Anantnag district in preparation for the upcoming Shri Amarnath Yatra (SANJY) 2024. The meeting was chaired by Major General Sudhir Bahl (Retd), who took a review of the various agencies and departments involved in disaster management in the context of SANJY 2024. Earlier, the meeting commenced with opening remarks by Lt Gen Syed Ata Hasnain (Retd). He stressed on the national significance of the Yatra and emphasised on the importance of swift mitigation and response to any disaster and hazards including cloud bursts, floods, fire, landslides, rockfalls etc. Later, under the chairmanship of Major General Sudhir Bahl (Retd), various departments, agencies and authorities including National Disaster Response Force, State Disaster Response Force, J&K Police, CRPF,  Fire and Emergency Services,  India Meteorological Department, Border Roads Organisation and others presented their preparedness. Notably, the SANJY 2024 is scheduled to begin from 29th June on both Baltal and Pahalgam axes.

**AMARNATH YATRA**

In Jammu and Kashmir, Director Health Services Kashmir (DHSK), Dr. Mushtaq Ahmad Rather conducted an extensive tour from Chandanwari Base Camp Hospital to Sheshnag Base Camp Hospital in connection with Shri Amarnathji Yatra beginning 29th of this month. During the tour, the DHSK inspected health care facilities established along Pahalgam axis. He inspected facilities at Base Hospital Chandanwari, Mid Pissu, Pissu Top, Mid Zojibal, Zojibal, Nagakoti and Base Hospital Sheshnag. The Director during the tour, held detailed review of health facilities in terms of availability of staff, infrastructure, drugs, equipment & other logistics required for smooth functioning of health care services. In addition to this, he took review of transit and static oxygen booth sites and gave directions regarding strengthening of medical facilities along the new route from Chandanwari to Pissu top. Space for additional oxygen booths was also outlined by the Director during the tour. The Director highlighted that a predefined checklist tool has been devised by the Directorate to check status of target achievement as per the mandate of health care facilities en-route. During the visit, the Director also outlined various gaps and gave onspot directions to the concerned officers for their redressal. He directed the officers to apprise the status of target achievements on daily basis. Mr Rather also interacted with the deputed advance staff and appreciated their efforts of delivering health care services in such terrain. He stressed them to continue performing duties and leave no stone unturned while delivering health care services to the yatris during upcoming Shri Amarnath Ji Yatra.

**NEET- ARREST- MAHARASTR**

The Nanded Anti-Terrorist Squad (ATS) detained Sanjay Tukaram Jadhav and Jalil Umar Khan Pathan on suspicion of their involvement in the NEET paper leak case, . Both of them are teachers at zilla parishad schools and run private coaching institutes in Latur Also, a case has been registered against a total of four named Iranna Mashnaji Kongalwar and Gangadhar (Delhi) at Shivajinagar Police Station in Latur. A case has been registered against these four under Sections 3(v), 4 and 10 of Latur's The Public Examinations (Prevention of Unfair Means) Act 2024 and Sections 420, 120 (b) of the Indian Penal Code. A SIT under the leadership of Latur

City Sub-Divisional Police Officer Bhagwat Funde has been constituted to investigate the entire case and further investigation is underway.

**TELANGANA-SCHOOLS**

The Telangana state government is planning to modernise government schools and Residential Schools. The government has taken an initiative for establishing SC, ST, BC and minority gurukul schools under a single roof at an integrated residential school campus. The integrated campuses will be constructed in all Assembly constituencies in the state. The construction of integrated campuses will be taken up in Kodangal and Madhira Assembly constituencies on pilot basis initially. Later, these campuses will be established in all the constituencies in a phased manner. Chief Minister Revanth Reddy, Deputy Chief Minister Bhatti Vikramarka and State Chief Secretary Santhi Kumari reviewed the establishment of integrated residential schools with officials concerned yesterday in Hyderabad. They examined designs for these integrated schools submitted by architects. Besides classrooms, school campuses will be constructed as advanced educational institutions on par with international schools. The integrated residential schools will provide all facilities to students. Officials have been asked to design and construct school campuses based on land availability. Each Integrated Gurukul Complex will be built on an area of about 20 to 25 acres.

**RIJIJU-PARLIEMENT**

Parliamentary Affairs Kiren Rijiju welcomes all the new elected members of Parliament to the 18th Lok Sabha set to begin today. In a social media post, Mr. Rijiju assured his availability to assist the members. He further looked forward for co-ordination to run the house.

**REV. IMD WEATHER**

India Meteorological Department (IMD) has forecast heavy to very heavy rainfall over south India for the next five days. The Southwest Monsoon has advanced into some more parts of Arabian Sea, Gujarat, parts of Maharashtra, Madhya Pradesh, Chhattisgarh, Odisha and Jharkhand. It is likely to advance further in the next few days. Light rainfall at many places accompanied with isolated thunderstorm, lightning and gusty winds is likely today over West Madhya Pradesh, Gujarat and Andaman and Nicobar Islands. Rainfall accompanied with

thunderstorm, lightning and gusty winds is very likely over Uttar Pradesh, Bihar, Jharkhand and Odisha during next 5 days. In North Eastern India and West Bengal, heavy to very heavy rainfall will continue to prevail for the next five days. Meanwhile, heat wave conditions at isolated places over west Uttar Pradesh, Punjab, Haryana, Chandigarh and Delhi is likely today and tomorrow and will abate after that.

**RUSSIA ATTACK**

In Russia, gunmen attacked two places of worship in the cities of Derbent and Makhachkala of North Caucasus region. The attack resulted in the deaths of at least seven police officers, a security guard, and a priest. The attacks occurred yesterday during the Orthodox festival of Pentecost, added a tragic note to the religious celebration. Six of the attackers have been killed, and police are actively searching for others involved. While the assailants have not been identified, Dagestan has previously been the scene of Islamist attacks. The motives and identities of the gunmen were also unclear, and there was no claim of responsibility for the attack. While, Russia's Investigative Committee, has begun a terrorism investigation.

**EAM-UAE**

External Affairs Minister Dr. S. Jaishankar met with his United Arab Emirates counterpart Sheikh Abdullah bin Zayed bin Sultan Al Nahyan in Abu Dhabi yesterday. Sharing about the same in a social media post, Dr. Jaishankar said that productive and deep conversations took place on the ever growing Comprehensive Strategic Partnership between the two countries. He also appreciated the discussion and insights of his UAE counterpart on regional and global issues.

**FUR REV T20 WORLD CUP**

In ICC Men's T20 World Cup Cricket,India will play against Australia today in their Super 8 at the Daren Sammy National Cricket Stadium, Gros Islet, St Lucia at 8 PM Indian Time.In the 31 previous head to head meetings in T20 matches , India hold an advantage with 19 wins, while Australia has won just 11 such encounters and one match had ended in no result. Team India already defeated Afghanistan and Bangladesh in the Super 8 group with ease . So a third straight win for India will not only make them the group toppers and send them to the

semifinals, it will also substantially threaten Australia's chances of progressing through to the semis. In another match , West Indies will take on South Africa at the Sir Vivian Richards Stadium, North Sound, Antigua at 06:00 A.M IST . Earlier. defending champion England stormed into the semi-finals after thrashing co-hosts USA by 10 wickets at Kensington Oval, Bridgetown, Barbados,last night .

**BANGLADESH YOGA SESSION**

In Bangladesh, the Assistant High Commission of India, Chittagong in collaboration with Cumilla District Administration organized a Common Yoga protocol session at the Police Lines Drill Shed, Cumilla on Sunday. Over 400 participants joined the post International Day of Yoga- 2024 event, which was conducted by the Quantum Foundation, Bangladesh.

The two-hour program in Cumilla began with an introduction to Ashtanga Yoga, followed by sessions catering to various skill levels. Popular Yoga event organiser Ahmed Shariif emphasized yoga's profound impact, stating, "Yoga can help build immunity through breathing exercises that strengthen the lungs. Regular practice of Yoga has beneficial effects on mental health of people as well". He added that yoga's true significance lies in creating "conscious human beings who see all life as one." The enthusiastic participation across gender and age groups demonstrates the growing popularity of yoga in Bangladesh, bridging diverse communities and promoting holistic well-being.

**JAISHANKAR-PASSPORT**

On the occasion of the 12th Passport Seva Divas, External Affairs Minister, Dr. S. Jaishankar greeted all Passport Authorities in India and abroad. Sharing his message in social media post, Dr. Jaishankar commended their efforts in furthering India's mission of a citizen centric foreign policy. He also lauded the widespread recognition of the significant development in the passport delivery program over the time. Dr. Jaishankar said that the Ministry of External Affairs reaffirms its commitment to make passport services more timely, reliable, accessible, citizen-friendly, transparent and accessible. He said that the Ministry rendered nearly 1.65 crore passport related services to citizens in 2023. He also hailed the commendable annual growth of nearly 15 percent in passport and other related services, last year. In a bid to reach out to

citizens at their doorsteps, the Ministry has so far operationalized 440 Post Office Passport Seva Kendra. The External Affairs Minister noted that for providing a similar service delivery experience to citizens abroad, the Ministry has successfully integrated the passport issuance systems in 187 of the Missions. Dr. Jaishankar further said that the Passport Police App has been initiated at 25 States and Union Territories covering nearly nine thousand Police Stations. The Passport Seva System has also been integrated successfully with DigiLocker system to facilitate paperless documentation process. Dr. Jaishankar reiterated the Government’s resolve in ensuring that Passports serve as crucial travel documents that significantly impact a country's development.

**HEALTH MINISTRY-FAKE NEWS**

Ministry of Health and Family Welfare has termed a message doing the rounds on social media claiming the provision of free health insurance to senior citizens by the ministry as fake. The Ministry has said that no such information has been shared by the Ministry.

**PM-PARL SESSION**

Prime Minister Narnedra Modi has said that the session of 18th Lok Sabha is beginning today with the resolve of building Viksit Bharat and asserted that his government will make constant efforts to serve the country and fulfill the aspirations of the people by taking everyone together. Briefing media outside Parliament ahead of the session, Mr. Modi said a majority is required to run the government but to run the country a consensus is of utmost importance. He added that his government wants to go ahead and speed up decisions by taking everyone together and by maintaining the sanctity of the Constitution. The Prime Minister highlighted that for the first time, the oath-taking ceremony of Lok Sabha MPs is happening in the new Parliament building after the Independence as earlier it used to happen in the old Parliament. Mr. Modi said that the world's largest election was conducted in a very grand and glorious manner. He said that the Lok Sabha polls have also become very important because for the second time after independence, the people of the country have given an opportunity to a government to serve for the third consecutive term.

**(BYTE- PM)**

The Prime Minister said the people of the country expect good steps from the opposition and he expressed hope that the opposition will live up to their expectations to maintain the dignity of democracy. He added that the countrymen do not want disturbance. Mr. Modi observed that the country needs a responsible opposition. He expressed confidence that the MPs of 18th Lok Sabha will try to fulfill these expectations of the common man.

**<><>DURGESH/DIWAKER/1140**